కొండముది శ్రీరామచంద్రమూర్తి

"అమ్మా.. నీపాలు చేదే!"

కన్నబిడ్డ ఆకలి తీర్చడం కోసం నాలుగు దిక్కులా తిరిగి నాలుగు పరకలేరుకు వచ్చిన తల్లిపిట్ట గూటిలో కువ కువ లాడుతున్న పసిగుడ్డు నోటికి తన ముక్కుతో ఆహారాన్నం దిస్తూ, కడుపుతీపి అనుభవంలోకి వచ్చి అర మూతలుగా కళ్ళు మూసుకుంటున్నది.

యజమాని దయతలచి వదిలిన పాలనే తల్లి పొదుగును కుమ్మి కుమ్మి మరీ తాగుతోంది లేగ దూడ.

మేడమీద బాల్కనీలో కూచుని, వొంటి చేత్తో ఉయ్యాల లాగుతున్న రజనికి ఆ రెండూ దృశ్యాలూ కనిపించి మనస్సులో ముల్లు గుచ్చుకున్నట్లైంది. హాల్లో వున్న ఉయ్యాల్లో తన కన్నబిడ్డ, కలల పంట, ఏడ్చి ఏడ్చి అలిసిపోయి నిద్రపోతున్నాడు. ఆ పసివాడు ఏ క్షణానైనా లేవొచ్చు. లేస్తాడంటేనే తనకు భయంగా ఉంది. ఏ తల్లికైనా అడ్డాల్లోవున్న పసివాడు అల్లనల్లన కళ్ళు తెరచి, బోసినోటితో నవ్వుతుంటే, కనిపించని స్వర్గం కాళ్ళ దగ్గరకు నడిచివచ్చినట్లుంటుంది. కానీ తన బిడ్డకు మెళకువ వస్తే మాత్రం తనకు ప్రతిక్షణం నరకమే.

ఆ పసివెధవకు డబ్బాపాలు పడవు. ఆవు పాలు వేడి. గేదెపాలు వాతం. తనకూ వుంటుంది వాణ్ని పయ్యెదచాటుకు తీసుకుని, రొమ్ము వందించాలని. ఆ పసివాడు కొన్ని తాగి, కొన్ని చుక్కలను పెదిమల చివరలనుండి కిందకు అల్లారిగా జారుస్తుంటే, మెల్లగా వాడి బుగ్గ గిల్లి ఆ తుంపరులను తుడవాలని, వాడు తన బుల్లి పెదిమలతో తన రొమ్ము నదిమిపెడితే అణచుకోలేని చక్కిలిగింతలతో వాణ్ని అమాంతం గుండెలకు హత్తుకోవాలని. కానీ ఏం లాభం? తనకా యోగం లేదు. వాడిది ఏడుపురాత. తనది పాలుపడని రొమ్ముల బాధ.

ఆ పసరుకాదని ఈ పసరూ, ఈ మందు కాదని ఆ మందూ తనచేత తినిపించింది తన

గొప్ప అవకాశం
ఫొటోగ్రఫీ, కలర్ ఫొటోగ్రఫి
మరియు స్క్రీన్ ప్రింటింగ్
పూర్తి సాంకేతిక విజ్ఞానాన్ని సులభమైన పద్ధతిలో నేర్చుకొనండి. పోస్టుద్వారా ఇంగ్లీషు లేదా హిందీ లేదా తమిళంలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.
KALAIMATHI NILAYAM
Nanjai thalaiyur-639 204.
TAMILNADU.

సెక్సు, సుఖవ్యాధులు, సంతానము, గర్భాశయ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవచికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.
సరోజ నర్సింగ్ హోమ్,
డాక్టర్ యన్. సరోజిని,
H.O. కొత్తపేట చౌకు, విజయవాడ–1.
బ్రాంచి : శీలంవారివీధి,జిన్నాటవర్,గుంటూరు.

సినీతారలు
మీకు నచ్చే నలుగురి తారల సెక్సు ఫొటో సెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి,నటుడి ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులగల డైరీ 2 రూ.
కావలసినవారు M.O. చేయండి.
వై. కె. మూర్తి,
దాసరివారివీధి విజయవాడ. 2.

డా. కె. యల్. నారాయణ

వైద్యవిద్వాన్, వైద్యాచార్య
చర్మవ్యాధులకు, స్త్రీల వ్యాధులకు, పక్షవాతం, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనతలకు, ఆయుర్వేద చికిత్స.
పోస్టుద్వారా చికిత్స కలదు.
లక్ష్మి కుమారి క్లినిక్,
మెయిన్ రోడ్, తెనాలి.

అమ్మా! నీ పాలు చేదే!

అత్తగారు. ఉహూ, అయినా పాలు పడలేదు. తన కన్నబిడ్డ కడుపాకలి తీరలేదు. నిస్సహాయతతో, గుండె కోతతో, రజనికి తెలియకుండానే ఆమె కళ్ళనుండి కన్నీరు కిందకు కారసాగింది. అప్పుడే అక్కడికి వచ్చాడు రాజారాం. చప్పుడు చేయకుండా ఆమె దగ్గరకు నడిచాడు. మెల్లగా కర్చీఫ్‌తీసి ఆమె కన్నీరు తుడిచాడు. ఆమె ఉలిక్కిపడింది. భర్తను చూసి గభాలున లేచి నిలబడబోయింది. ఆమెను లేవకుండా రెండు బుజాల మీదా చేతులువేసి మెల్లగా నొక్కి కూర్చోపెడుతూ, ప్రేమగా అన్నాడు. "మన మధ్య మర్యాదలేవిటోయ్...! కూచో... కూచో... కూచుని వాడు లేవకుండా చూడు. లేస్తే ఇహ ఇల్లుపీకి పందిరేస్తాడు."

"పాపం, వాడు మాత్రం ఏం చేస్తాడండీ? ఆకలికి తట్టుకోలేకపోతున్నాడు !"

రాజారాం చిరుకోపంతో అన్నాడు. "అంత ఆకలి అయినవాడు, ఏవో పాలు తాగి పొట్ట నింపుకోవచ్చుగా, నీ పాలకోసమే అంత అఘోరింపు దేనికీ ?"

భర్తకోపంచూసి, అంత దుఃఖంలోనూ రజనికి నవ్వు వచ్చింది. "తల్లిపాలకోసం బిడ్డ తపనపడ్డంలో అఘోరింపేముందండీ. బిడ్డకు పాలిచ్చుకోలేని దురదృష్టం నాది ?" రాజారాం ఇంకా కోపంగానే ఉన్నాడు. "అదేం కాదు. ఈ రోజుల్లో అందరు బిడ్డలూ తల్లి పాలమీదనే బతుకుతున్నారేవిటీ ? ఏ పాలు దొరికితే ఆ పాలు తాగడం నేర్చుకోవాలిగాని !"

అతను బాల్కనీ చివరకువెళ్ళి నుంచుని సిగరెట్టు ముట్టించుకున్నాడు. వెన్నెల పసివాడి చిరునవ్వులా నిర్మలంగా, మనోహరంగా ఉంది. ఎక్కడో ఏ తల్లి పాడుతున్న జోలపాటో గాలిలో తేలివస్తో సర్వ ప్రకృతినీ ఆర్ద్ర పరుస్తోంది.

అంత ఎత్తుమీదినుంచి చూస్తే వీధికి అవతలగా ఖాళీస్థలంలో వున్న ఓ చుట్టుగుడిసె కనిపిస్తోంది. ఆ చుట్టు గుడిసె బీదగా ఉండి, పాతగా ఉంది. ఆ చుట్టు గుడిసె ముందు వయసులో ఉన్న వో ఆడపుట్టువు కూచునివుంది. ఆమె వొళ్ళో ఏడాది వయస్సున్న వో పాపవుంది. ఆ పాప కేరింతాలు కొడుతున్నది. ఆ కేరింతాలకు ఆ తల్లి మురిసిపోతున్నది. ఇంతలో ఆ పాప పాలకోసం మారాం చేయడం కనిపించింది. ఆ తల్లి ఆ పసిదాన్ని లాలనగా మరింతగా దగ్గరకు తీసుకుంది. పమిటకొంగు పక్కకు తప్పించింది. జారుముడిగా ఉన్న రెవిక ముడి విప్పింది. తన వక్షానికి ఆ పసిదాన్ని హత్తుకుంటూ, ఓ చనుమొనను దాని బోసినోటి కందించింది.

అంత దూరంనుంచి కూడా రాజారాంకు కళకళలాడుతున్న ఆ తల్లి మొహం, ఆరోగ్యంగా ఉన్న ఆ బిడ్డరూపం, పొంగిన ఆ తల్లి పాలిండ్లు,

ఆనందంగా కదులుతున్న పసిబిడ్డ పెదవులు కనిపించినట్లే అనిపించింది.

అతని మనసులో మెరపులా వో వూహ మెరిసింది. ఒకేవొక అంగలో భార్య రజని దగ్గరకు వచ్చాడు. చిలిపిగా ఆమె మొహంమీదకు గుప్పున సిగరెట్టుపొగ వదిలాడు. ఆమె ఉక్కిరిబిక్కిరయింది. రవ్వంత దగ్గుతూ, "ఏవిటండీ ఇది, అవతల పిల్లవాడు ఎక్కడ నిద్దర్లేస్తాడో నని నేను హడిలిచస్తుంటేను ... !" అన్నది చిరాకు పడుతూ.

"భయపడ్డాలూ, హడలిచావడాలూ ఇహ నీకేం అక్కర్లేదే బాలామణి !" విప్పారిత నేత్రాలతో, ఆశ్చర్యంగా రజని తన భర్తవంక చూసింది. "ఎందుకనీ ?"

"తనను గన్నతల్లి పాలుకాకున్నా, మరో అమ్మపాలు వాడికేర్పాటు చేస్తున్నా" అంటూ ఎదుటి గుడిసెముందు కూర్చున్న తల్లీ బిడ్డల్ని రాజారాం చూపించాడు.

"వాళ్ళా ?"

"ఏం ? వాళ్ళకేం ?"

"ఎవన్నా రోగాలూ గట్రా ఉంటయ్యేమో నండీ !"

"కాయకష్టం చేసుకు బతికేవాళ్ళు, మన కన్నా వాళ్ళే ఆరోగ్యంగా ఉంటారు. పైగా ఏ తల్లి పాలైనా సరే, అమృతంతో సమానం."

"తన బిడ్డక్కాకుండా, మన బిడ్డకు ఇస్తుందా ఆవిడ తన పాలను ?"

రాజారాం ఒక్కక్షణం మౌనంగా ఉండిపోయాడు. జీవిత రహస్యం తెలిసినవాడిలా అన్నాడు, "డబ్బు సాధించలేనిదంటూ ఏమీలేదు ఈ లోకంలో !"

"కన్నబిడ్డ నోటి కూడును ఏ తల్లీ డబ్బు కమ్ముకోదు." రజని నమ్మకంగా అన్నది. రాజారాం ఆమెతో వాదనకు దిగలేదు.

బిడ్డకు పాలిచ్చి నిద్రలోకి జోగుతుండడంతో, కుర్రదాన్ని బుజాన వేసుకుని లోపలకు వెళ్లడానికి సిద్ధమవుతుండగా, ఎదురుగా వో అయిదున్నరడుగుల ఆగంతుకుడొకడొచ్చి నిలబడ్డంతో రవంత తొట్రుపడి, అంతలో సర్దుకుంటూ "ఎవురు బాబూ తవరు. ఎవురు కావాలి తమకు ? " అన్నది రత్తాలు.

"నువ్వే ! "

"నానా ! " రత్తాలు కళ్లల్లో ఎర్రజీరలు. "ఏతనుకుంటున్నారేటి నన్ను ? బజారు మడిసి నముకున్నారేటి ? పిల్ల తల్లిని ! ! కనపట్టంలా ? ఎళ్లండెల్లండి, నా మొగుడొచ్చే ఏలయింది, ఆడి కసలే ముక్కుమీద కోపం ! " అంటూ లోపలకు వెళ్లిపోబోయింది.

వెనక్కు తిరిగిన రత్తాలు కొప్పులో ఎర్రని కనకాంబరాలు. నల్లగా నిగనిగలాడుతున్న ఆమె బలిష్టమైన శరీరం చుట్టూ ఎర్రని కోక.

"అది కాదమ్మా!" రాజారాంకు తనన్న మాటలోని పొరపాటు తెలిసివచ్చింది. "నేనందుకు

రాలేదు. నేనటువంటి వాణ్ని కానేకాదు. నీ పాల కోసం వచ్చాను !''

''నా పాలా ?'' ఈసారి రత్తాలు — దండతాడిత భుజంగమే అయింది. ''నానేం పాల వాపారం సేడంలేదు. ఎశ్లెళ్ల — వొంటరిగా వున్న ఆడదాన్ని ముగ్గులోకి దింపడానికి రకరకాల సాకులు !'' ఆమె మరో రెండడుగులు వెనక్కు వేసింది.

పరాయి స్త్రీ ముందు సరిగా మాట్లాడ్డం రాని తన చేతకానితనానికి తనను తనే లోలోపల తిట్టుకున్నాడు రాజారాం. ''అదిగాదమ్మా !'' ఒకసారి గొంతు సవరించుకున్నాడు. ''ఎదురింటి మేడలో, పై భాగంలో అద్దెకుంటున్నాంమేము.''

ఆమెలో ఏదో గుర్తుకు వచ్చిన సూచనగా కళ్లలో తెలిసినతనం. ''అట్టాగా ! మీ కుర్రాడే నేటి, పొద్దుగుంకులూ వొహటేమైన ఏడుత్తుంటాడు ! ఆ గుంటణ్ని సవుదాయించడం సేత కాదేటి మీ ఆడదానికి ?''

''చేతకాక్కాదు, పాల్లేక !''

''ఆడదానొంటో పాల్లేకపోతే అదేం ఆడ కూతురు బాబూ ? పుట్టినోడికి పాలు కుడపక పోతే ఆడెట్టా బతుకుతాండంట ?''

''మా కుర్రవాణ్ని బ్రతికించమని అడగ డానికే ఇప్పుడు నీ దగ్గరకు వచ్చాను ?''

''మీ బుడ్డోణ్ని నేనెట్టా బతికిస్తానూ?''

''వాడికి పాల దానం చేసి...''

''అర్థం అయ్యేట్టు సెప్పండ సామీ !''

''మా అబ్బాయికి తల్లి పాలు తప్ప మరే పాలూ పడవు. నువ్వువాడికి పాలిస్తే...''

''మరి నా కూతురేం కావాలి ?'' వెంటనే అడిగింది రత్తాలు సూటిగా.

జవాబు చెప్పలేదు రాజారాం. కాసేపు ఉభయుల మధ్య నిశ్శబ్దం. చివరకు అతనే అన్నాడు.

''నీ ప్రశ్నకు నేను సమాధానం చెప్పలేను— కానీ, నువ్వు నాకు జేసే సహాయానికి నీకు ఎంత డబ్బు కావాలో చెప్పు, అంతా ఇస్తాను. ఆ డబ్బు పెట్టి నీ కూతురికి నువ్వు మంచి మంచి గౌన్లు కుట్టించొచ్చు, కాళ్ళకు వెండి పట్టాలు చేయించొచ్చు, మొలకు సిగ్గుబిళ్ళ కొని పెట్టొచ్చు, మెడలో బంగారు గొలుసు అలంక రించొచ్చు, చేతులకు గాజులు తొడిగించొచ్చు...''

''కానీ ఇయ్యన్నీ నా బిడ్డకు తల్లిపాలతో సమానమౌతయ్యా సామీ ? అది జరగని పని కానీ ఎళిపో సామీ ! ఎళిపో !''

రత్తాలు బిడ్డతోసహా లోపలికు వెళ్ళిపోయి తడిక తలుపు థడాలున వేసేసింది. ఆ తలుపును తన గుండెలమీదనే వేసి కొట్టినట్లనిపించింది రాజారాంకు. హతాశుడై, మ్రాన్పడి అట్టే నిలుచుండిపోయి, కొంతసేపయింతర్వాత మెల్లగా తెప్పరిల్లి కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి తిరిగి వచ్చేశాడు. రాజారాం అటు వెళ్ళాడో లేదో, ఇటు రత్తాలు మొగుడు, నిరాశగా చుట్టు గుడిసె దగ్గరకు వచ్చి, గుమ్మం ముందు నిలబడి విసగటగా, ''వుసేయ్ రత్తీ, రత్తీ !'' అంటూ పిలిచాడు.

''వత్తన్నా మావా !'' రత్తాలు వచ్చి తలుపు తీసింది. మొగుణ్ని ఆ స్థితిలో చూసి ఆశ్చర్యపడుతూ, ''రిక్షా ఏది మావా ?'' అని అడిగింది.

''బకాయి పూర్తిగా సెల్లిత్తే కాని, వోనరుగాడు బండి ఈనన్నాడే ?''

''అదేం పోయేకాలం ఆ దొంగసచ్చినోడికి ? వారం రోజులు బకాయికే బండి నాగేసు కోవానేటి ?''

''అదంతే మరి, ఆళ్ళోనర్లూ, మనం వర్కర్లూ ! సెవట మనదీ సుకం ఆళ్ళదీ !'' కన్న బిడ్డని చాపమీద పదుకోబెట్టి, కట్టుకున్న వాడికి వీపు రుద్ది వేణ్నీళ్ళు పోసింది రత్తాలు. వేడివేడి గంజిలో కొరుక్కోడానికి వేయించిన చల్ల మిరపకాయలు పక్కన పెట్టింది. అతను మెల్లగా నడుం వాల్చింతర్వాత తల్లిగా పక్కన చేరి, తన పాలను ఖరీదు చేయడం కోసం వచ్చిన రాజారాం గురించి చెప్పింది. చివరిదాకా విన్న రత్తాలు మొగుడు చివాలున లేచి కూచుంటూ అడిగాడు ''నువ్వేవని సెప్పావ్ జవాబూ ?''

''అమ్మనని సెప్పాను !''

వాడామాట వినగానే చాచి బలంగా రత్తాలు చెంపమీద కొట్టాడు. ''ఏమన్నావ్ ?'' అంటూ అడిగాడు మరోసారి ధూర్తంగా.

''అమ్మ తల్లేవరూ కన్నబిడ్డకోసం వొంట్లో దాచుకున్న పాలమ్మదన్నాను.'' ఏడుస్తోంది రత్తాలు.

''ధూత్— నీ సిగదరగ!'' వాడు కాంట్రించి మూలగా ఉమ్మేశాడు.

''మడిసి సెర్మానికి ఇలువనేదు. మడిసి పేణానికి ఇలువనేదు. మడిసి వొంటో వున్న పాలకిలువేవిటే ?...ఆడికేదో గతినేక ఇలవ కడతా నన్నాడు, వొడేసి నాక్కోక దర్మపన్నాలు సెప్తా వేటే— దర్మపన్నాలు ?!''

ఆ తర్వాత వాడు తనలో తను అనుకుంటు న్నట్టుగా పెద్దగా అన్నాడు. ''అడిగినంతిత్తా నన్నాడు కదా ఆ మారాజు — కావలసినంచుచ్చేసు కుంటే. అద్దెరిక్షా ఎందుకే — సొంత రిక్షాయే కొనుక్కోవచ్చు, నాను రిక్షా వోనర్నైతే, నువ్ ఓనరు పెళ్ళానివై పోతావ్ ! మన గుంతది రిక్షా వోనరు కూతురు— తెల్సిందా ? అప్పుడు మనకు సివాట్లూ, సెప్పుదెప్పలూ ఉండవ్, వొంగి వొంగి దణ్నాలెట్టక్కర్లేదు — మన కట్టం మనకే మిగులిద్ది. ఈయేటికి ఓ రిక్షా వుంటే, వచ్చే ఏటికి అది రెండు పిల్లల్ని పెట్టుద్ది — మూడో ఏటికి అది నాలుగు పిల్లల్ని పెట్టుద్ది. అర్థమైందా ఎర్రిమొగమా ! రేపొద్దున్న ఎల్లి, మనకెంత కావాలో అంతడుగు ఆళ్లను — మొహమాటడక !''

భర్త మాటల్ని వెర్రిగా వింటోంది రత్తాలు. ఆమె మొహంలో పరుచుకుంటున్న నీడల్ని గమనించాడు రత్తాలు మొగుడు. ఆఖరుగా అన్నాడు. ''నాను సెప్పినట్టు సేత్తే నిన్ను నా గుండెల్లో ఎట్టుకుంతా! సెయ్యకపోతే నీగుండెల్లో కుంపటెడతా !— నీ ఇట్టం !!''

మర్నాడు సూర్యుడు నిద్ర లేవకముందే నిద్ర లేచింది రత్తాలు. పిల్లవంక దిగులుగా



అమ్మా! నీ పాలు చేదే!

చూసింది. తలమీద కొంగు తిప్పకొని ఎదురు మేడవైపు నడిచింది.

ఆమె చెప్పిందంతా విన్నది రజని. "పాలిచ్చినందుకు వెయ్యి రూపాయలా ?" అన్నది ఆశ్చర్యంగా.

"మీ అబ్బాయికి పాలిచ్చినందుక్కాదమ్మా! నా సిట్టితల్లికి పాలీనేక పోయినందుకు !!"

"అయితే ఒక షరతు. నువ్వు ఇరవైనాలుగ్గంటలూ మా అబ్బాయి దగ్గరే ఉండిపోవాలి, పాపం, వాడికెప్పుడు ఆకలవుతుందో ఏమో ! ఆకలైతే వాడొక్క క్షణం ఊరుకోలేదు !"

"కానీ నా సిట్టితల్లి... నా సిట్టితల్లి..!" అనుకుంది లోలోపల రత్తాలు. "నా కడుపున పుట్టినందుకు, పాలమ్ముకుంటున్న తన తల్లిని సూసి, సిగ్గుతో, అవమానంతో, సాపమీద వో మూల సగం చచ్చి పడుంటుంది !"

"ఏవిటాలోచిస్తున్నావ్ ?"

"ఎడవాన్సలైనా ఇత్తారేమోనని !"

"ఎంత కావాలి ?"

"వో అయిదొందలిప్పించండి !"

రాజారాం మాట్లాడకుండా అయిదు వందలూ తెచ్చి ఆమె చేతికిచ్చాడు. రత్తాలు అవి తీసుకుని, "ఇప్పుడే వత్తానమ్మా !" అంటూ పరుగెత్తుతున్నట్టుగా ఇంటికి వచ్చింది. ఆ కాయితాల్ని భర్తమీద గిరవాటేసి కొట్టింది. కంఠంలో గీరతో, కళ్ళల్లో ఎర్రజీరతో అన్నది—

"ఇదిగోనయ్యా నువ్వు ఆశపడ్డ డబ్బు ! నా వొంటో పాలకు అల్లిచ్చిన ఎడవాన్సు డబ్బు. రిక్షాయే కొనుక్కుంతావో, ఓవరువే అవుతావో నీ ఇట్టం !! కానీ వాఇంటో వేవప్పుడు నా ఆడ కూతురు ఏడ్సిందంటే మాత్రం, నా నిందు కొప్పకొనేది నేదు !"

ఆ అయిదువందల్నీ వాడు ఆశగా ఏరుకున్నాడు. కళ్ళకద్దుకున్నాడు. జేబులో కుక్కుకుంటూ అన్నాడు — "ఏడ్సిందంటే, గొంతు పిసికి సంపేత్తాను. నీ ఒంతో ఉన్న పాలన్నీ ఆల్లకూ ఆల్లకూ మువ్వప్పుడు ఏ బాదా నేకుండా అమ్మేసేయొచ్చు, ఏవంతావ్ ?"

రత్తాలు భర్తవేపు భయంభయంగా చూసింది. వాడన్నంతపనీ చేసాడు— మూర్ఖుడు అనిపించింది.

"వొద్దొద్దు. నువ్వంత పని సెయ్యొద్దు. నా కూతురు ఏడవనే ఏడవదు. నా కూతురికి నా పాలే అక్కర్నేదు." అంటూ గబగబా ఇంత వేపాకు తీసుకువచ్చి రసం తీసింది. ఆ రసాన్ని ఆరగా ఆరగా తన వక్షస్థలంనిండా రాసుకుంది. కుంకుడుకాయలు కొట్టి ఆ పులుసు తీసి, తన పాలిండ్లకు పట్టించుకుంది.

"అమ్మా ! ఆకలే ! పాలు !" అంటూ

గ మ ని క

పాఠకులు పడ్డ వంటలే పడితే "ఎప్పుడూ అవే వంటలా ?" అంటారు. కనుక 'వంటలు' పంపే వారు ఓసారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని— సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.

—సం.

'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు

తమపేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాయాలని మనవి చేస్తున్నాము.

—సంపాదకుడు.

నూతన యవ్వనం పొందండి ! సంతానవంతులు కండి. చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి. హస్త ప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్కలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స! పోస్టుద్వారా చికిత్స కలదు.

"క్యాంపులు" :— ప్రతి ఆదివారం 'భీమవరం' షణ్ముఖ లాడ్జిలో ఉదయం 8 గం. నుండి సాయంత్రం 6–30 గం. వరకు. ప్రతినెల 1 మరియు 16 తేదీలలో 'రాజమండ్రి' హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గం. నుండి రాత్రి 9 గం. వరకు.

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కురోడ్, *గుడివాడ*-521301 ★ ఫోన్స్ : 522 & 540.

వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

తెల్లమచ్చలకు చికిత్స

తెల్లమచ్చలు నయంకాని వేమీ కావు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయి వుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.

SRI AYURVEDIC PHARMACY (A.S.P.)

P.O. KATRI SARAI (GAYA)

దగ్గరకు వచ్చిన పసిబిడ్డ నోటికి తను చనుమొనల్ని అందించింది.

ఆ పసిబిడ్డ తన నోటికి తడి తగలగానే ''థూత్ !'' అంటూ ఉమ్మేసింది. ''అమ్మా ! నీ పాలు చేదే !'' అంటూ దూరంగా పారిపోయింది.

పారిపోతున్న కూతురివేపు చూస్తూ తన మొగుడితో అన్నది రత్తాలు. ''ఏ తల్లీ చెయ్యని పాపం చేస్తున్నా ! — నీకోసం !! ఆ పసిదాని ఉసురు మాత్రం తగలనీమాకు !! అది మనకు సెరుపు సేస్తది. దాని కడుపాకలి తెలుసుకుని మసులుకో ! డబ్బాపాలే ఇత్తావో, పళ్లరసమే పట్టిత్తావో, నాకాడకు మాత్రం తీసుకు రామాక !! కన్నబిడ్డను సూత్తూ మరో అమ్మ బిడ్డకు నాను పాలీనేను !!''

రత్తాలు కళ్ళనీరు కళ్ళ కుక్కుకుంటూ గబగబా బయటికి వెళ్ళిపోయింది.

రత్తాలు పాలుతాగి రజని కొడుకు బంతిలా తయారవుతున్నాడు. వాడిప్పుడు ఏడుపు మానేశాడు. రాత్రిపూట హాయిగా నిద్రపోతున్నాడు. రాజారాంకూ రజనికీ రాత్రుళ్ళు మధురాతి మధురంగా ఉన్నాయి. కానీ —

రత్తాలుకు మాత్రం రోజులన్నీ వంటరి ఖైదులా ఉన్నాయి. ఆమె రజని కొడుకును విడిచి ఒక్క క్షణంకూడా బయటికి పోవడానికి వీల్లేదు. ఆ కుర్రవాడు మంచంమీద పడుకుంటే, ఆమె ఆ మంచం పక్కనే కింద చాపవేసుకుని పడుకోవాలి. వాడు లేచినప్పుడు వాణ్నెత్తుకుని ఆడించాలి. వాడికి ఆకలేస్తే వాడు తాగినన్ని పాలివ్వాలి. పాలు కాస్త తగ్గుతున్నట్లనిపిస్తే, పాలు పట్టడానికి ఆమె మందులు తినాలి. ఆమె అప్పుడప్పుడూ రోడ్డుకు అవతలగా ఉన్న చుట్టు గుడిసెవేపు చూసేది. దూరంగా మిణుకు మిణుకుమంటున్న దీపం. ఆ దీపం వెనకాల ఏ చీకటి దాగివుందో ఆమెకు కనిపించేది కాదు. ఆ చీకట్లో ఏ పాపం, ఏ శోకం దాగివున్నాయో ఆమెకు వినిపించేదికాదు.

నెల తిరక్కుండానే మరో అయిదువందలూ ఆమె తీసుకుంది. ఆ అయిదు వందలూ తీసుకుని తన ఇంటికి పరుగెత్తుకుని వచ్చింది.

ఇంటిముందు ముద్దులు మూట కడుతున్న కొత్త రిక్షా. 'పోన్లే ! నా పాలు అమ్మ కుంటేనేం — నా మగడు ఓనరైపోనాడు' అనుకుంది. సంబరపడుతూ లోపల కడుగు పెట్టింది. లోపలి దృశ్యంచూసి విచలిత అయింది.

రత్తాలు మొగుడు, రత్తాలు రావడం చూడలేదు. కూతుర్ను చూసి శోకన్నాలు పెడుతున్నాడు. ''కళ్లు తెరవ్వే సిట్టితల్లీ ! సొంత రిక్షాకోసం నీ నోరు కొట్టేసినా కానీ నేనంత కసాయోణ్నికాదే !! అమ్మనే, ఇంకెప్పుడూ మీ అమ్మ పాలమ్మనీను ! అదిగో మన సొంత రిక్షా !! ఏం తెమ్మంటావ్ నీకు !! బత్తాయిపళ్లట్టుకు రానా ? జామకాయలు కొనితేనా ? పోనీ, నా తల్లీ — ఐస్ఫ్రూటు తింటావేటి ? ఏం కావాలో సెప్పవే, నన్ను సంపమాకే ! — మీ అమ్మొచ్చి ఏందయ్యా నా కూతురిట్టా అయిసోనాది, పుల్లనాగుంది, అంతే నేనేం జవాబు సెప్పుకోనే ? నిజంగానే తన వొంటి పాలమ్ముకోడానికే నిన్ను సంపేసినానంతుంది నన్ను !! నీకే దన్నా అయితే దాని మొహం సూడలేనే నేను !!''

దీనంగా, దిగాలుగా, నిస్సహాయంగా, వేదనా స్వరంలో కూతుర్ని చూస్తూ మాట్లాడుతున్న తన మొగుడికి వెనకాతల నిలబడి ఆ పసిబిడ్డ వేపు చూసింది రత్తాలు.

ఆ పిల్ల శరీరంలో బొమికలే తప్ప,మాంసం ఏదీ ? ఆ పిల్ల కళ్ళల్లో ఏవీ ప్రాణాలు ? — ఎక్కడికి పోతున్నాయి అవ్వి ?!

''నా సిట్టితల్లీ, నా రామసిలకా,'' అంటూ రత్తాలు అమాంతం వెళ్లి ఆ పిల్లను తన సందిట్లోకి తీసుకుంది.

''ఇదిగోనే, వొచ్చేసాన్నేను !! మీ అయ్యగారు, ఎవురు సెప్పినా ఇహ నిన్నిడిసి ఎళ్లను. ఇయిగో, ఈ అయిదొందలూ మీ అయ్యకిచ్చేత్తున్నా, ఇహ నువ్వూ నేనూ వొకటి !! మన్నెవ్వరూ ఏరు సెయ్యలేరు. నా పాలన్నీ నీకే !!'' అంటూ అయిదు వందల కాయితాలూ తన భర్త వేపు విసిరికొట్టి, ఆవేశంతో రెవిక గుండీలను తెంపి తన పాలిండ్లను కూతురు పాలిపోయిన పెదిమల కందించింది.

ఎక్కడో నూతిలో గొంతుకలా ఆ పసిబిడ్డ స్వరం.

''ఊహు, నాకొద్దు ... అమ్మా, నీ పాలు చేదే !!''

ఎంత ప్రయత్నం చేసినా ఆ పసిబిడ్డ పెదవులు పాలకోసం విడివడడంలేదు. విడివడితే, ''అమ్మా, నీ పాలు చేదే !'' అన్న మాటలు తప్ప మరోటి లేదు. ఆ మాటలు విన్న రత్తాలు మొగుడు ఇహ దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు.

''కాత్తల్లీ ! నీ తల్లి పాలు సేదు కాదే ! అవి ఎంతో గొప్ప మనసుగల తల్లివి !''అంటూ పసిబిడ్డడిలా రత్తాలు వక్షానికి తన తలను ఆనించి తన నోటి నిండా పాలు పీల్చి కూతురు వేపు వంగాడు.

తండ్రి చేష్ట చూస్తున్న ఆ పసిబిడ్డ ఒక్కసారి పెద్దగా అరిచింది, ''ఒద్దు నాన్నా ! అమ్మ పాలు చేదు !!'' అరిచిన ఆ కంఠం నిశ్చలమైంది. ''సిట్టీ !'' అంటూ అరిచిన ఆ తండ్రి నోట్లోంచి వేడిగా ఉన్న రత్తాలు వొంటి పాలు ఆ పసిబిడ్డ మొహంమీద జల్లులా వచ్చిపడ్డాయి.

బయట మంచి ఉధృతంగా వో గాలికెరటం. గదిలో మిణుకు మిణుకు మంటున్న బుడ్డిదీపం కొండెక్కింది. గదిలో చిక్కని చీకటి. వెక్కివెక్కి ఏడుస్తున్న మగవాడి కంఠస్వరం. ''ఎందుకయ్యా ఏడుత్తావ్ ? రిక్షా ఓనరువి గందా ! సచ్చిన కూతుర్ని వోనరు కూతుర్ని సేసినావు గందా ? ఆ రిక్షాలో నీకు నా సిట్టితల్లి మొదటి పాసింజరయ్యా ! తీసికెళ్లింత బుగ్గిసెయ్ !!'' అన్నది రత్తాలు.

తమ ఒంట్లో పాలు తమ బిడ్డలకే పట్టలేని అభాగ్యులైన ఎందరో ఆడవాళ్లల్లో వో చరిత్ర హీనురాలు !! ★

ఇటీవల నెల్లూరులో జరిగిన కుమారి చల్లా జయలలిత, శ్రీలక్ష్మి నృత్య ప్రదర్శనకి అధ్యక్షత వహించిన డా. బెజవాడ గోపాలరెడ్డి, ముఖ్యఅతిథి జిల్లాకలెక్టరు కుమారి సుజాతారావు, నృత్య కళాకారిణులు — చల్లా సోదరీమణులని చిత్రంలో చూడవచ్చు.